# సంచలన దినపత్రిక హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 61 ,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, బుధవారం 18-03-2026



రిపోర్టర్లు కావలెను

హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విస్తృతంగా నడుపబడుచున్న హంస కలం పత్రికకు జిల్లాల వారిగా స్టాఫర్లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)

సంప్రదించవలసిన సెల్ నెంబర్

9346255044

9966555449


## భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం



విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి

## నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా.. తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి



మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు

ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది

ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది

అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్

## నోటిఫికేషన్‌కు ముందు మమతా బెనర్జీ కీలక నిర్ణయం..



### పెండింగ్ డీఏ విడుదల

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయం

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు

## కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

- బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు
- కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారు
- రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు
- రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శలు
- ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు



హైదరాబాద్: కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసమని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...

## - కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

- డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనం
- డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు
- మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు
- ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుంది



అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు.

## 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'.. ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

ద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు

ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించింది

2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో..

కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం

ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవం



## నెతన్యాహును వెంటాడి చంపుతాం



ఇంటర్నెట్ డెస్క్: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గత కొంతకాలంగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో రకరకాల వదంతులు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది. నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది.



## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ...

# టీడీపీపై షర్మిల ఫైర్

అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో టీడీపీ ఎంపీ పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!



పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలు

# ఏపీలో నేటి నుండి "రైతన్న మీ కోసం".. చంద్రబాబు ఆదేశం!

రైతులకు అవగాహనా కార్యక్రమం

రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు

రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగ సంక్షేమం కోసం రైతులకు అవగాహన కల్పించడం కోసం మార్చి 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు రైతులకు మద్దతుగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు అగ్రి టెక్, డీప్ టెక్ ద్వారా సాగు విధానాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నారు.

రైతులకు అవగాహనా కార్యక్రమం

ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రారంభమవుతుందని తెలుస్తోంది. రైతు సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఏపీలోని రైతులు ఎల్నినో నేపథ్యంలో ముందస్తు అంచనా ప్రకారం ప్రాంతాలవారీగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ అవగాహన కార్యక్రమంలో సూచనలు పొందనున్నారు.

## పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా - అమిత్ షా ఆగ్రహం



రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం

పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా

అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు - కాకాణి గోవర్ధన్ రెడ్డి



- పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారు
- డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు.
- సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదు

# భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం మరోసారి తన శౌర్యాన్ని చూపింది. బారాముల్లా జిల్లా ఉరి సెక్టార్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ ఆపరేషన్‌లో భారత ఆర్మీ, జమ్ముకశ్మీర్ పోలీసులు కలిసి ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేశారు.

అసలేం జరిగిందంటే?

ఉరి సెక్టార్‌లోని బుచ్చార్ ప్రాంతం గుండా ఉగ్రవాదులు సరిహద్దు దాటేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన సైన్యం, మార్చి 14-15 మధ్య రాత్రి ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టింది. ఈ క్రమంలో పొదల్లో నక్కిన ఉగ్రవాదుల కదలికలను గమనించిన జవాన్లు వారిని హెచ్చరించారు. భద్రతా దళాలపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపగా, ఎదురుకాల్పుల్లో ఒక పాక్ ఉగ్రవాది హతమయ్యాడు. ఘటనా స్థలం నుంచి ఏకే రైఫిల్, పిస్టల్స్, భారీగా మందుగుండు సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఇంకా ఎవరైనా నక్కి ఉన్నారేమోనన్న అనుమానంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

మరోవైపు పూంచ్ జిల్లాలో చేపట్టిన 'ఆపరేషన్ షేరీ కలాన్'లో ఒక విషాదం చోటుచేసుకుంది. అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో విధి నిర్వహణలో ఉన్న జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ సుబేదార్ సందీప్ కుమార్ ధాకా ప్రమాదవశాత్తు జారి పడిపోయారు. వెంటనే ఆయనను పోతాలోని మిలిటరీ ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆయన వీరమరణం పొందారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఈ ధీర జవానుకు వైట్ నైట్ కోర్ప్స్ ఘన నివాళులు అర్పించింది.

# నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా..
# తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి

ఢిల్లీ: దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల కు నగారా మోగింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈసీ వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం.. అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ రెండు విడుతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడుత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడుత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో శాసనసభల పదవీకాలం మే, జూన్‌ల నెలల్లో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కూడా ఈసీ పూర్తిచేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు షెడ్యూల్ ప్రకటించారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. అందులో తమిళనాడులో 234, పశ్చిమబెంగాల్‌లో 294, కేరళలో 140, అస్సాంలో 126, పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

# నోటిఫికేషన్‌కు ముందు
# మమతా బెనర్జీ కీలక నిర్ణయం..
# పెండింగ్ డీఏ విడుదల

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ సహా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి ఆదివారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. అయితే, ఈ నోటిఫికేషన్ విడుదలవ్వడానికి కొన్ని గంటల ముందు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ మొదలైనట్లు మమతా బెనర్జీ వెల్లడించారు. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థల్లోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, పంచాయతీలు, మున్సిపల్ సంస్థలు, ఇతర సంస్థల ఉద్యోగులకు ఈ డీఏ విడుదల వర్తిస్తుంది. ఈ నెల నుంచే ఉద్యోగులకు డీఏ అందుతుంది. మరోవైపు రాష్ట్రంలోని పురోహితులకు, ముసీంల్లోని మొయిజ్జిన్‌లకు అందిస్తున్న గౌరవ వేతనాన్ని కూడా పెంచారు. ప్రస్తుతం అందిస్తున్న రూ.1,500కు అదనంగా మరో రూ.500 అందించనున్నట్లు తెలిపారు. ఇకపై వారికి రూ.2,000 గౌరవ వేతనం అందుతుంది. ఈ పెంపుపై ప్రభుత్వానికి వారు చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు మమత తెలిపారు. అయితే, ఈ నిర్ణయాల్ని మమత.. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి కొన్ని గంటల ముందు తీసుకోవడం విశేషం. వీటికి సంబంధించిన ఆదేశాలు జారీ అవ్వడం, అధికారిక ఆమోదం తెలపడం, ఈ ప్రక్రియ మొదలవ్వడం జరిగిపోయింది. దీంతో ఈ నిర్ణయాలపై ఎన్నికల నోటిఫికేషన్ ఎఫెక్ట్ పడదు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంటుందనే సంగతి తెలిసిందే. ఈ కోడ్ అమలులో ఉండగా, ఇలా ప్రజలకు లబ్ధి చేకూర్చే నిర్ణయాలు తీసుకోకూడదు. అందుకే మమత ముందే అప్రమత్తమై నిర్ణయం తీసుకుంది. ఇది వచ్చే నెలలో జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీకి మేలు చేస్తుందని మమత భావిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. ఏప్రిల్ 23న తొలి దశ, ఏప్రిల్ 29న రెండో దశలో ఎన్నికలు నిర్వహిస్తారు. మే 4న ఫలితాలు వెల్లడవుతాయి. నోటిఫికేషన్ వెలువడటంతో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

# కేసీఆర్‌ది అభివృద్ధి అయితే
# రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్సీ సలీంతో కలిసి ముస్లిం మహిళలకు రంజాన్ కిట్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మైనారిటీ నాయకులు సలీం ఇప్పటివరకు 10వేల తోఫా కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. కేసీఆర్ నిరుపేదల గురించి ఆలోచించి షాదీ ముబారక్ పథకంతో లక్ష రూపాయలను అందజేసేవారని గుర్తుచేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక షాదీ ముబారక్ అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు. ఇమామ్ మౌజమ్‌లకు వేతనం పెంచుతామన్నారని... తులం బంగారం ఇస్తామని అన్నారని.. ఏ ఒక్కటీ ఇవ్వలేదని చెప్పారు. రెండున్నర సంవత్సరాల్లో ఒక్క ఇల్లు కట్టలేదు కానీ లక్ష ఇళ్లు కూల్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్‌తో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసమని అన్నారు. కేసీఆర్ హయాంలో మంచినీటి ఇబ్బందులు పోయాయని.. కానీ మళ్లీ మంచినీటి ఇబ్బందులు పోయాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్ ఎందుకు మాయమైందని ప్రశ్నించారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న నాయకుడు కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. మీ అందరి దయ వల్ల అల్లా దయవల్ల మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. మళ్లీ మంచి రోజులు రావాలని అన్నారు. రంజాన్ నెల పవిత్ర మాసమని.. ఏదైనా కోరుకుంటే జరుగుతుందని వ్యాఖ్యానించారు. నేడు ప్రపంచమంతా యుద్ధ వాతావరణం ఉందని తెలిపారు. సిలిండర్ దొరకడం లేదు.. నిత్యవసర ధరలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. ప్రజలందరి ఇబ్బందులు తొలగిపోవాలని ప్రార్థించాలని సూచించారు. మళ్లీ అందరికీ మంచి రోజులు రావాలని కోరుకుందామని పేర్కొన్నారు.

# 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'..
# ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

ఢిల్లీ: బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్‌గాంధీ తన లేఖలో కొనియాడారు. ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు. బహుజనుల ఓటు, గళం, ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారని, ఈ దేశం అందరిదీ అని చాటిచెప్పారని వివరించారు. ఆయన కృషివల్లే ఎంతో అణగారిన వర్గాల ప్రజలు రాజకీయాలను న్యాయం, సమానత్వం సాధించే మార్గంగా చూడటం ప్రారంభించారని లేఖలో రాశారు. ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించిందని, ఆ హామీలను సమాజంలో అట్టడుగున ఉన్నవారికి అందించేందుకు కాన్షీరామ్ తన జీవితాన్ని అంకితం చేశారని రాహుల్ కీర్తించారు. ఇటీవల లక్నోలో జరిగిన 'సామాజిక పరివర్తన దివస్' కార్యక్రమంలోనూ ఈ డిమాండ్‌కు బలమైన మద్దతు లభించిందని ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారు. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. రాహుల్ ఈ అంశాన్ని లేవనెత్తడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవమని రాహుల్‌గాంధీ ప్రధానికి రాసిన లేఖలో అభిప్రాయపడ్డారు. ఆయనను సాధికారతకు చిహ్నంగా భావించే కోట్లాది మంది ఆకాంక్షలను నెరవేర్చినట్లు అవుతుందని రాహుల్ తన లేఖను ముగించారు. అయితే, రాహుల్ డిమాండ్‌పై బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శలు గుప్పించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వంటి దళిత ఐకాన్‌ల గురించి విషయంలో కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను ఆమె నిలదీశారు.

# నెతన్యాహును వెంటాడి చంపుతాం

మొదటి పేజీ తరువాయి

నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది. సోషల్ మీడియాలో ఈ మేరకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. చిన్నారులను పొట్టనపెట్టుకున్న ఆయనను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా ఘర్షణలు మొదలై ఇప్పటికే రెండు వారాలు గడిచిపోయాయి. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొన్ని రోజులుగా బహిరంగ ప్రదేశాల్లో కనిపించకపోవడంతో ఆయన ఆచూకీ విషయంలో రకరకాల వదంతులు వ్యాపించాయి. ఈ క్రమంలో ఇటీవల నెతన్యాహు పత్రికా సమావేశానికి సంబంధించిన వీడియో విడుదల కావడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. వీడియోలో నెతన్యాహు చేతికి ఏకంగా ఆరు వేళ్లు ఉండటం గమనించిన కొందరు అది ఏఐతో చేసిన వీడియో అని కామెంట్ చేశారు. ఈ క్రమంలో అమెరికా రాజకీయాల విశ్లేషకురాలు కాండిస్ ఓవెన్స్ కూడా నెతన్యాహు ఎక్కడ? అని ప్రశ్నించడం మరింత కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ప్రధాని క్షేమంగా ఉన్నారని ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. నెట్టింట ప్రచారంలో ఉన్న వదంతులను కొట్టిపారేసింది. ఇక నెతన్యాహు తనయుడు కూడా కొన్ని రోజులుగా కనిపించట్లేదన్న వార్త కూడా ప్రస్తుతం కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన మార్చ్ 9 నుంచి ఎలాంటి పోస్టులు పెట్టకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక ఈ యుద్ధంలో ఇప్పటివరకూ దాదాపు 2 వేల మంది మరణించగా వారిలో అధిక శాతం మంది ఇరాన్ పౌరులేనని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ... టీడీపీపై షర్మిల ఫైర్

మొదటి పేజీ తరువాయి

అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు చేయడం దారుణం. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా? డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా, ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారు?" అని ప్రశ్నించారు. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా? అని షర్మిల నిలదీశారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. డ్రగ్స్‌పై నిజంగానే కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలనుకుంటే, ముందుగా తమ సొంత పార్టీ ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ విసిరారు.

# ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు
# సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!

అమరావతి: మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలను చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌ను ఆదేశించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు. వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

# డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు
# ఎంపీగా ఉండే అర్హత లేదు- కాకాణి గోవర్ధన్ రెడ్డి

అమరావతి: డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారని, డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో జరిగిన వీకెండ్ పార్టీలో డ్రగ్స్ కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలో పుట్టా మహేశ్ డ్రగ్స్ తీసుకున్నట్లు ఈగిల్ ఫోర్స్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఈ ఘటన ఏపీ రాజకీయాల్లో పెద్ద దుమారం రేపింది. ఈ నేపథ్యంలో కాకాణి మాట్లాడుతూ, "చంద్రబాబు బ్రాండ్ అంటేనే డ్రగ్స్ బ్రాండ్" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనతో వైసీపీ నేతలు టీడీపీని 'డ్రగ్స్ పార్టీ'గా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ డ్రగ్స్ కేసుపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఇదే ఫామ్‌హౌస్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం పుట్టా మహేశ్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ..
# రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా
# - అమిత్ షా ఆగ్రహం



ఢిల్లీ: ప్రధాని మోదీని, బీజేపీని వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశాన్ని అపఖ్యాతి పాలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఇటీవల రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రాహుల్ చర్యలను ఏ భారతీయుడూ సమర్థించడని అన్నారు . ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్న హోంమంత్రి అమిత్ షా ఆ రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి సంబంధించి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు. 'గత పదిహేనేళ్ల పాలనలో కాంగ్రెస్ అస్సాం వైద్యారోగ్య బడ్జెట్ నుంచి రూ.150 కోట్లు కాజేసింది. ఆ పార్టీ కేవలం తమ కుటుంబాల పాలన కోసమే పని చేసింది. ఆ సమయంలో రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది' అని అమిత్ షా విమర్శించారు. అస్సాం రాష్ట్రంలోని వైద్య సదుపాయాలను గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల స్థాయికి తీసుకురావడానికి సీఎం హిమంత బిశ్వశర్మ ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు (దీబీూ జం జశీఅస్త్రతీవంం ూవమ్ఘవ). రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కాగా, త్వరలో అస్సాం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో హోం మంత్రి అమిత్ షా తరచుగా పర్యటనలు చేస్తున్నారు.

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...
# - కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి



డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

# ఏపీలో నేటి నుండి
# "రైతన్న మీ కోసం".. చంద్రబాబు ఆదేశం!



మొదటి పేజీ తరువాయి

రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు

ప్రతి జిల్లాలోను రైతు సేవా కేంద్రం పరిధిలో వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, సహకార నీటి సంఘాల సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపడతారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంగా ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం అందించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట

రైతాంగం సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పంటకాలువల్లో పూడిక తొలగింపు పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కాలువలను శుభ్రం చేయించినట్లు పేర్కొన్నారు. దీంతో సాగునీటి సరఫరా మెరుగుపడిందని అన్నారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త



హైదరాబాద్: తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ నెల 22వ తేదీన రైతు భరోసా మొదటి విడత నిధుల విడుదల చేయనుంది. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో నిధులు విడుదల చేయనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ నిధుల్ని మొత్తం మూడు విడతల్లో విడుదల చేయనున్నారు . తొలి విడతగా రూ. 3, 590 కోట్ల నిధులు విడుదల చేయనుండగా, రెండో విడతగా రూ. 2, 650 కోట్ల నిధులు విడుదల చేయనున్నారు. ఈ నెల 22వ తేదీన తొలి విడత, ఆపై 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. మొత్తం మూడు విడతల్లో రూ. 9 వేల కోట్ల నిధులను విడుదల చేయనున్నారు.

డైలమాకు తెర..!

గత యాసంగిలో రైతు భరోసా పెట్టుబడి సాయం ముందుగానే రైతుల ఖాతాల్లో ఎకరానికి 6 వేల చొప్పున జమ చేసిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుత యాసంగిలో రైతు భరోసా ఇంకా రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తమైంది. చెందుతున్నారు. ఈ యాసంగి రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ చేస్తుందో చేయదో అన్న ఆందోళనలో ఉన్న సమయంలో ప్రభుత్వం శుభవార్త చెప్పడంతో రైతుల డైలమాకు తెరపడింది. ప్రస్తుత యాసంగి సీజన్ జిల్లా వ్యాప్తంగా 5,16,327 ఎకరాల్లో వరితో పాటు వివిధ పంటలు సాగయ్యాయి. వరి సుమారు 5 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. పెట్టుబడుల సమయంలో రైతుభరోసా అందక రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చింది. పొలాలు దున్నకం, విత్తనాలు, ఎరువుల కొనుగోలు, వరి నాట్ల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెట్టుబడి కోసం అధిక వడ్డీకి అప్పులు తీసుకుని యాసంగి సాగును పూర్తి చేశారు. రైతు భరోసా వస్తుందనే ఆశతో అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. తాజాగా రైతు భరోసా నిధులపై ప్రభుత్వ ప్రకటనతో రైతులకు ఊరట లభించింది.

# గ్యాస్ వినియోగదారులకు బిగ్ షాక్..
# కేంద్రం కొత్త ఆదేశాలు



న్యూఢిల్లీ: ఎల్‌పీజీ,పీఎన్‌జీ గ్యాస్ వినియోగదారులకు కేంద్రం బిగ్ షాక్ ఇచ్చింది. వినియోగదారుల వద్ద ఒక గ్యాస్ కనెక్షన్ మాత్రమే ఉండాలని సూచించింది. రెండో గ్యాస్ కనెక్షన్ ఉంటే వెంటనే తిరిగి ఇచ్చేయాలని తెలిపింది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రపంచ దేశాల్లో గ్యాస్, చమురు,ఎరువుల రంగాలను తీవ్ర సంక్షోభానికి గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో పలు దేశాలు సంక్షోభాన్ని తగ్గించేలా ఆయా రంగాల్లో కఠిన నిబంధనలు అమలు చేస్తున్నాయి. తాజాగా భారత్ సైతం ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్‌ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. గ్యాస్ వినియోగదారులు ఏదైనా ఒక గ్యాస్ కనెక్షన్ వినియోగించుకోవాలి. రెండో గ్యాస్ కనెక్షన్ ఉంటే వెంటనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం ఇవ్వాలని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఎల్‌పీజీ నియమాలలో మార్పులు చేసింది. ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. పిప్డ్ నేచురల్ గ్యాస్ పాటు లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఎల్‌పీజీ కనెక్షన్‌ను తిరిగి సంబంధిత ఏజెన్సీలకు ఇచ్చేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయం ఇంధన వినియోగంలో పారదర్శకతను పెంచడమే కాకుండా, సబ్సిడీ దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా తీసుకున్నట్లు అధికారిక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక గృహాలు పీఎన్‌జీ కనెక్షన్‌తో పాటు ఎల్‌పీజీ కనెక్షన్‌ను కూడా కలిగి ఉన్నాయి. ఇది వినియోగదారులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ, సబ్సిడీ లబ్ధి విషయంలో గందరగోళం, దుర్వినియోగం జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఒక గృహానికి ఒకే ఇంధన కనెక్షన్ అనే విధానాన్ని కఠినంగా అమలు చేయాలని నిర్ణయించింది. పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్ ఉన్న గృహాలు వెంటనే ఎల్‌పీజీ కనెక్షన్‌ను సమర్పించాలి. ఈ ప్రక్రియను ఆలస్యం చేయకుండా సంబంధిత గ్యాస్ కంపెనీలకు సమాచారం ఇవ్వాలి. ఇకపై సబ్సిడీ లబ్ధి ఒకే కనెక్షన్‌కు మాత్రమే వర్తిస్తుంది. ఈ నిర్ణయం వల్ల వినియోగదారులకు కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్నవారు ఇకపై ఎల్‌పీజీ సబ్సిడీ పొందలేరు. ఎల్‌పీజీ కనెక్షన్‌ను సమర్పించిన తర్వాత పీఎన్‌జీ ద్వారా గ్యాస్ నిరంతర సరఫరా కొనసాగుతుంది. ఇంధన వినియోగంలో పారదర్శకత పెరుగుతుంది. అక్రమ గ్యాస్ కనెక్షన్లు తగ్గనున్నాయి. ఈ నిర్ణయంపై గ్యాస్ వినియోగదారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు పీఎన్‌జీ కనెక్షన్ ఉన్నవారు ఎల్‌పీజీ అవసరం లేదని భావిస్తున్నారు. అయితే అత్యవసర పరిస్థితుల్లో ఎల్‌పీజీ సౌకర్యం లేకపోవడం ఇబ్బందికరమవుతుందని మరికొందరు అంటున్నారు. కాగా, పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ , అలాగే పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డ్ ద్వారా విడుదలైన గణాంకాల ఆధారంగా దేశంలో లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ కనెక్షన్ 33.2కోట్ల మందికి.. పిప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్1.36కోట్ల మంది వినియోగిస్తున్నారు.

# విదేశాల్లో ఉన్న సొంత పౌరుల రక్షణలో భారత్ మేటి...
# అంతర్జాతీయ మీడియా ప్రశంసలు

న్యూఢిల్లీ: ప్రపంచంలోని ఏ మూలన సంక్షోభం తలెత్తినా, యుద్ధ మేఘాలు కమ్ముకున్నా... అక్కడ చిక్కుకుపోయిన తమ పౌరులను కాపాడుకోవడంలో భారత్ అత్యంత చురుగ్గా, వేగంగా స్పందించే దేశంగా ముందు వరుసలో నిలుస్తోందని ఓ తాజా నివేదిక ప్రశంసించింది. ఈ విషయంలో భారత ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత, సమన్వయంతో కూడిన భారీ తరలింపు చర్యలు ప్రపంచవ్యాప్తంగా దేశ కీర్తిని పెంచుతున్నాయని 'టైమ్స్ కువైట్' తన కథనంలో పేర్కొంది. కేవలం తమ పౌరులనే కాకుండా, అత్యవసర సమయాల్లో విదేశీయులను సైతం సురక్షితంగా తరలించి భారత్ తన మానవతా దృక్పథాన్ని, అంతర్జాతీయ సంఘీభావాన్ని చాటుకుంటోందని ఆ నివేదిక కొనియాడింది. వేగవంతమైన దౌత్యపరమైన చర్చలు, ప్రభుత్వ ఏజెన్సీల మధ్య అద్భుతమైన సమన్వయం, సమర్థవంతమైన సైనిక లాజిస్టిక్స్‌తో వేలాది మంది భారతీయులను ప్రమాదకర పరిస్థితుల నుంచి సురక్షితంగా స్వదేశానికి చేర్చగలిగిందని వెల్లడించింది. ఇటీవలి కాలంలో చేపట్టిన ఆపరేషన్ రాహత్, ఆపరేషన్ సంకట్ మోచన్, ఆపరేషన్ గంగ, ఆపరేషన్ కావేరి వంటివి ఇందుకు నిదర్శనమని నివేదిక వివరించింది. 2025 మధ్యలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు, భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధు' పేరుతో తమ పౌరులను సురక్షితంగా తరలించింది. సంక్షోభ ప్రాంతంలోని వారిని ముందుగా పొరుగున ఉన్న అర్మేనియాకు తరలించి, అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తీసుకొచ్చారు. ఈ తరలింపు ప్రక్రియ చాలా సాఫీగా, చక్కటి ప్రణాళికతో జరిగిందని, ప్రయాణ ఏర్పాట్లు చేసేంత వరకు సౌకర్యవంతమైన వసతి కల్పించారని స్వదేశానికి తిరిగి వచ్చిన వారు తెలిపినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారత రాయబార కార్యాలయం అందించిన సహాయం చూసి తాను ఆశ్చర్యపోయానని కశ్మీర్‌కు చెందిన సెహ్రిష్ రఫీక్ చెప్పినట్లు టైమ్స్ కువైట్ ఉటంకించింది. 'మా కోసం రాయబార కార్యాలయం ఇంతలా శ్రమిస్తుందని నేను మొదట నమ్మలేకపోయాను. కశ్మీరీలు అందరూ భారత ప్రభుత్వానికి నిజంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు' అని ఆమె అన్నారు. ఈ ఆపరేషన్ ఎంతో సహాయకారిగా ఉందని, తమ భద్రతకు భరోసా ఇచ్చిన ఎంబసీకి పుల్వామాకు చెందిన మీర్ మహ్మద్ ముషారఫ్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో భారత్ 'ఆపరేషన్ గంగ'ను ప్రారంభించి రికార్డు స్థాయిలో తరలింపు చేపట్టింది. ఈ ఆపరేషన్ ద్వారా 23,000 మందికి పైగా భారత పౌరులతో పాటు 18 దేశాలకు చెందిన 147 మంది విదేశీయులను కూడా సురక్షితంగా తరలించింది. పౌరులను మొదట పోలాండ్, రొమేనియా, హంగరీ, స్లోవేకియా, మోల్డోవా వంటి పొరుగు దేశాలకు చేర్చి, అక్కడి నుంచి ప్రత్యేక పౌర, సైనిక విమానాల్లో భారత్‌కు తీసుకొచ్చారు.

అదే మా ప్రథమ ప్రాధాన్యత: భారత విదేశాంగ శాఖ

"విదేశాల్లోని భారత పౌరుల భద్రత, శ్రేయస్సే మా ప్రథమ ప్రాధాన్యత. వారిపై ప్రతికూల ప్రభావం చూపే పరిణామాలను మేము ఉపేక్షించలేము" అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. గతంలో అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల సమయంలోనూ భారత ప్రభుత్వం అక్కడి పరిణామాలను నిశితంగా గమనిస్తూ, పౌరుల తరలింపునకు అన్ని మార్గాలను అన్వేషించింది. స్వదేశానికి తిరిగి రావాలనుకునే వారి కోసం విమాన ఛార్జీలను స్థిరంగా, అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంది. ఈ నిరంతర ప్రయత్నాలు, మానవతావాదంతో కూడిన స్పందన... బాధ్యతాయుతమైన ప్రపంచ శక్తిగా భారత్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## గత కొన్ని రోజులుగా కూకట్ పల్లి మూసాపేట్,జనతా నగర్ బస్తీలో



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** మంజీరా నీరు సరఫరా అయ్యే పైప్ లైన్ లో డ్రైనేజీ నీరు కలుషితం కావడంతో,బస్తీలో ఉంటున్నటువంటి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ మేరకు వాటర్ బోర్డు కు సంబంధించిన డీజీఎం అధికారి చంద్రశేఖర రావు గారితో కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం మరియు వాటర్ బోర్డ్ అధికారులతో కలిసి మరమ్మత్తులు జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వారితో మాట్లాడి వీలైనంత త్వరగా ఈ మరమ్మత్తులను పూర్తి చేసి, రాబోయే రోజుల్లో ఇబ్బందులకి గురికాకుండా యధావిధిగా ప్రజలకు మంచినీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్‌లో సత్తా చాటిన కానిస్టేబుల్ అశోక్: సీపీ, డీసీపీ చేతుల మీదుగా పురస్కారం



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** ఇటీవల నిర్వహించిన సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్లో బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ అశోక్ అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో తన నైపుణ్యాన్ని చాటుకుని తృతీయ స్థానాన్ని (3తీం ్రాశ్రీఖెవ) కైవసం చేసుకున్నారు. మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ డా. రమేష్ రెడ్డి, కానిస్టేబుల్ అశోక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన ప్రతిభను కొనియాడుతూ నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, సీటీసీ ఏసీపీ గంగారాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజుతో కలిసి కానిస్టేబుల్ అశోక్, బాలానగర్ జోన్ డీసీపీ రితి రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీ నగదు పురస్కారం అందించి కీలక సూచనలు చేశారు.. పోలీసులు ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయి. నేర పరిశోధనలో ప్రతిభ చూపిన వారిని గుర్తించి గౌరవించడం వల్ల, తోటి సిబ్బందిలో కూడా ఉత్సాహం పెరుగుతుందని డిసిపి అభిప్రాయపడ్డారు.

## మార్చి 20 న తెలంగాణ కేబినెట్ సమావేశాలు

హైదరాబాద్ **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** మార్చి 20న తెలంగాణ కేబినెట్ సమావేశాలు గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ తరఫున కీలక ప్రకటన వెలువడింది రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 20 -2026 న ఉదయం 9:30 గంటలకు జరగనుందన్నారు ఈ సమావేశం తెలంగాణ లెజిస్టిక్ అసెంబ్లీలోని అసెంబ్లీ కమిటీ హాల్ లో నిర్వహిస్తున్నట్లు అధికార నోట్ వెల్లడించారు మంత్రులు అందరు ఈ సమావేశానికి హాజరు కావాలి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు సూచించారు ఈ కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన ముఖ్య నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్నారు.

## జనంలో రీల్స్ పిచ్చి రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతోంది.



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** వ్యూస్ కోసం కొందరు ప్రాణాలను పణంగా పెడుతున్నారు. తాజాగా దిల్లీలో (ఐవశ్రీష్ట్రఱ) అలాంటి ఘటనే చోటుచేసుకుంది. తుపాకీతో స్టంట్ చేయబోయి ఓ యువకుడు మృతి చెందాడు. లోడ్ చేసిన గన్తో రీల్ చేస్తుండగా.. అది పేలి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. మృతుడిని తూర్పు దిల్లీకి చెందిన పవన్గా గుర్తించారు. పవన్ ఈ రీల్ చేస్తుండగా పక్కనున్న స్నేహితుడు దాన్ని రికార్డ్ చేశాడు. బటన్ ఎలా నొక్కాలో మిత్రుడు చెబుతుంటే.. పవన్ తుపాకీని లోడ్ చేశాడు. ఆ తర్వాత గన్ ను ఛాతీకి గురిపెట్టుకొని కెమెరా వైపు చూసి నవ్వాడు. వీడియో రికార్డు చేస్తున్న వ్యక్తి 'కాల్చొద్దు అన్నా..' అని చెప్పినప్పటికీ.. పవన్ కంగారులో ట్రిగ్గర్ నొక్కేశాడు. దీంతో బుల్లెట్ గుండెల్లోకి దూసుకెళ్లి.. ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అతడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ తుపాకీ వీడియో రికార్డు చేసిన పవన్ స్నేహితుడిదేనని పోలీసులు తెలిపారు. దానికి లైసెన్స్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు

## మహిళా సాధికారతతోనే నవసమాజ నిర్మాణం:జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు..



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టి టి యు సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సదాశివపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల ఘనంగా మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్రను కొనియాడుతూ నేటి సమాజానికి వెలుగు రేఖలు మహిళలు మాత్రమే అన్నారు ఒక తల్లిగా చెల్లిగా ఆలీగా వారు పోషించని పాత్ర ఎనలేనిది అన్నారు. టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యానాథ్ మాట్లాడుతూ, "మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, నేడు అంతరిక్షం నుంచి రక్షణ రంగం వరకు అన్నింటా తమ ముద్ర వేస్తున్నారని" కొనియాడారు. టి టి యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు. ఎం. మోహన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని కోరారు. టి టి యు జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే దేశం పురోగమిస్తుందని వారు స్పష్టం చేశారు. అనంతరం సదాశివపేట్ మండల విద్యాధికారి ఎన్. శంకర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు ఎన్ని సమస్యలున్న విధులపట్ల నిబద్ధతో పని చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టి టి యు రాష్ట్ర కార్యదర్శి మొగులయ్య,టి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం. శంకర్, బట్టు నర్సింహా రాజు జిల్లా కార్యదర్శులు రాములు టి టి యు సదాశివపేట మండల అధ్యక్షులు జగన్మోహన్, ప్రధానకార్యదర్శి జగదీశ్వర్,మహిళా కార్యదర్శులు సౌజన్య,ప్రధానోపాధ్యాయులుజయసుధ,ఝాన్సీ,ఉపాధ్యాయులు జయశ్రీ, వినోద,లలితంబికా, ఇందిరా దేవి, లత, రజిని,సభ్యులకు బహుమతులు అందజేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అల్విన్ కాలనీ డివిజన్ ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలో రెండు వీధులలో డ్రైనేజీ లైన్ జామ్ అయ్యి సమస్యగా ఉందని కాలనీ ప్రజల సమాచారంతో,





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ శ్రీ అరేకపూడి గాంధీ మరియు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గార్ల ఆదేశాలమేరకు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాలనీలో పర్యటించి ఎయిర్ టెక్ యంత్రంతో మరియు వాటర్ వర్క్స్ సిబ్బందితో డ్రైనేజీ లైన్ ను దగ్గరుండి క్లియర్ చేయించి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లేష్, ఖాజా,సూపర్వైజర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీలు, 'అర్బన్'లపై కక్ష అవసరమా?

బిబి బద్రి నర్సన్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** ఆయుధాలను అప్పగించి లొంగిపోతున్న మావోయిస్టులను చేరదీస్తున్న ప్రభుత్వాలకు మాజీలు శత్రువులుగా కనిపించడం వింతగా ఉన్నది. తమ తోటివారి సంతాపసభలో పాల్గొన్నందుకు ప్రభుత్వం వారిని దేశద్రోహుల కింద జమ కడుతున్నది. గత అక్టోబర్‌లో ఆపరేషన్ కగార్ కాల్పుల్లో మరణించిన ఓ మావోయిస్టు అంత్యక్రియల్లో, సంతాప సభలో పాల్గొన్న 230 మందికి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఇటీవల నోటీసులు జారీ చేసినట్లు పత్రికల్లో వచ్చింది. అందరినీ మాజీ మావోయిస్టులుగా ముద్ర వేయడం మరింత విచిత్రంగా ఉన్నది. ఒకవైపు రోజుకు కొందరు అన్నట్లు మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వస్తుంటే..మాజీలపై ఈ దాడి ఏమిటని జనం విస్తుపోతున్నారు. ఎన్‌కౌంటర్లలో చనిపోయిన నక్సలైట్ల సంతాపసభల్లో 'ఆయన గొప్ప వీరుడు, జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేశాడు. ఆయన ఆశయాలను కొనసాగించాలి' అనే మాటలు సాధారణంగా వినిపించేవే. తెలంగాణ గడ్డపై ఇది సర్వసాధారణమే. ఆ మాటలు అన్నవారుగానీ, విన్నవారుగానీ వెంటనే అడవుల్లోకి వెళ్లి ఉద్యమకారులు అయిపోరు. లోపలివాళ్లే బతుకుజీవుడా అని లొంగిపోతుంటే ఇప్పుడు కొత్తగా అందులో చేరేదెవరు? నక్సల్స్ వైపు యువత ఎక్కువగా మళ్లిన కరీంనగర్ పల్లెల్లో ఇలాంటి విషాద, ఉద్విగ్న సందర్భాలు ఎన్నో! పోలీస్ కాల్పుల్లో నక్సలైట్లు మరణించినప్పుడు వారి ఊర్లలో జరిగే అంతిమ సంస్కారాల్లో ఇవన్నీ పరిపాటే. దీనికి కారణం..అక్కడి ప్రజల్లో ఉద్యమం పట్ల ఉన్న అభిమానం అనుకోవచ్చు లేదా చనిపోయిన మనిషితో ఉన్న అనుబంధం కావచ్చు. ఇదే మొదటి సంతాపసభ కాదు, చివరిది కూడా కాకపోవచ్చు. గత అక్టోబర్‌లో మావోయిస్టు అగ్రనేతల్లో కరీంనగర్ ప్రాంతానికి చెందిన ఒకరు ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మరణించాడు. ఆయన మృతదేహాన్ని తీసికెళ్లిన కుటుంబ సభ్యులు తమ సొంత గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. తమకు తెలిసిన మనిషి, సుమారు 45 ఏళ్ల తరువాత మృతదేహంగా ఊరికి వచ్చాడని తెలిశాక చుట్టుపక్కల గ్రామాల్లోని వారి బంధువులు, ప్రజలు ఆ అంత్యక్రియలకు భారీగా తరలివచ్చారు. ఇలాంటి సందర్భాల్లో ఎర్ర జెండాలు, నినాదాలు కూడా మామూలే. అయితే దాదాపు ఆరు నెలల కిందట జరిగిన ఆ సంతాపసభలో పాల్గొన్న వారిపై ఎన్ఐఏ ఇప్పుడు నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం పాటిస్తున్న ఈ ద్వంద్వ విధానాలతో కొత్తగా గందరగోళం ఏర్పడే అవకాశం ఉన్నది. కేంద్రం మావోయిస్టుల అణచివేత విధానాలపై తీసుకుంటున్న కొత్త నిర్ణయాలకు, ఎన్ఐఏ దూకుడుకు మధ్య సమన్వయలోపం కనబడుతున్నది. పాతవారు లొంగిపోతుండగా సాధారణ పౌరులకు మాజీలుగా ముద్ర వేస్తే..లొంగుబాట్లపై ప్రభుత్వాలు ఇస్తున్న వెసులుబాట్లకు అర్థమే లేదు. నక్సలైట్లను అణచివేశాక అర్బన్ నక్సలైట్ల భరతం పడతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అంటుంటారు. మావోయిస్టుల అధ్యాయమే ముగుస్తున్నప్పుడు అర్బన్ నక్సలైట్ల గొంతు మూగబోయినట్లే. ఆపరేషన్ కగార్ మొదలైనప్పుడు 'కాల్పులు ఆపాలి, శాంతి చర్చలు జరపాలి' అన్నవారు..లొంగుబాట్లను చూసి విస్తుపోయారు. అడవిలోనే వారి అలికిడి ఆగిపోయాక ఇక అర్బన్‌లో ఏముంటుంది? ఆ సిద్ధాంతంపై, దానిని పాటించిన వ్యక్తులపై బీజేపీ నేతలకు సహజంగానే కసి ఉంటుంది. మాజీ అని, అర్బన్ అని ముద్రలేసి సాధారణ జీవితం గడుపుతున్న వారిని ఇబ్బందులకు గురిచేయడం కార్యాచరణ లోపమే అవుతుంది. నక్సలైట్ల అణచివేతలో భాగంగా ప్రభుత్వాలు లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాయి. అయితే ఆ ఉద్యమానికి యాభై ఏండ్లకు పైగా చరిత్ర ఉన్నందున నక్సలైట్లలో మాజీలు ఉన్నారు. పట్టుబడి, శిక్షలు పడి జైళ్లకు వెళ్లివారు ఉన్నారు, లొంగిపోయి కేసులను ఎదుర్కొంటూ సాధారణ జీవితం గడుపుతున్నవారు కూడా ఉన్నారు. ఇప్పుడు అగ్రనేతలే లొంగిపోతున్న తరుణంలో వారికన్నా ముందే ఏదోవిధంగా ప్రజల్లోకి వచ్చినవారు నేరస్తులు ఎలా అవుతారనేది అసలు ప్రశ్న. నేరం చేయాలని పార్టీ సభ్యులను ఆదేశించినవారు లొంగిపోతుంటే, వారి ఆదేశాల మేరకు నేరం చేసి జైళ్లలో ఉన్నవారి పరిస్థితిని ఎలా అర్థం చేసుకోవాలి? నేరానికి ప్రణాళిక రచించడం, పురిగొల్పడం కూడా చట్టపరిధిలో నేరమే. నాయకస్థాయిలో ఉన్నవారు లొంగిపోయి తమ తలపై ఉన్న నగదు బహుమతిని తీసుకొని ఇండ్లకు వెళ్తుంటే దళ సభ్యులు జైళ్లలో మగ్గడం ఒక విరోధాభాసమే. ఒకేవిధమైన నేరం చేసినవారు ఒకరు బయట ఉండడం, మరొకరు లోపల ఉండడం చట్టానికి పరీక్షే. ఇంతవరకు లొంగిపోయిన వారిలో ఎవరినీ పోలీసులు అరెస్టు చేయలేదు. లొంగిపోయినవారి కేసుల విషయంలో చట్టం సానుభూతితో పరిశీలించాలని ఓ లొంగుబాటు సభలో సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మావోయిస్టులు అంటూ ఏకంగా 230 మందికి జారీ చేసిన నోటీసుల విషయంలో ఎన్ఐఏ పునరాలోచన అవసరం. ఎందుకంటే..గత అక్టోబర్ నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. ఉద్యమం తుదిఘట్టంలో ఉన్నందున ఆ ఆవేశాలు చల్లారిపోయాయి. మాజీలు, లొంగిపోయినవారు, అర్బన్ నక్సలైట్లుగా పేరుపడ్డవారు..ఎవరైనా పార్టీ భావజాలాన్ని మోయడానికి సిద్ధంగా లేరు. పార్టీ నిర్ణయం విషయంలో బహిరంగంగా మాట్లాడటం కూడా తగ్గింది. వరుసగా పోలీసు కాల్పుల్లో మావోయిస్టులు మరణిస్తుంటే సానుభూతి కలాల కన్నీళ్ల కవిత్వం కొంతకాలం వచ్చింది. లొంగుబాట్లు పెరిగాక అదీ ఆగిపోయింది. ప్రజా కళలు ఇప్పుడు పాజ్ మోడ్‌లో ఉన్నాయి. ఈ దశలో తాజా మాజీలను వదిలేసి మాజీలపై చర్యలు అర్థరహితమే.

# సర్కిల్ 51లో 'అక్రమ' సామ్రాజ్యం వార్తలు రాసినా ఉలకరు.. పలకరు!

### ముడుపుల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు..

### డిప్యూటీ కమిషనర్ 'మౌనం' వెనుక మర్మమేంటి?













**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** గ్రేటర్ హైదరాబాద్‌లోనే అత్యంత కీలకమైన ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఈ అక్రమాలపై వరుసగా వార్తా కథనాలు వస్తున్నా, సామాజిక మాధ్యమాల్లో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా.. ఇక్కడి అధికారులకు మాత్రం అవేవీ పట్టడం లేదు. నిబంధనలను తుంగలో తొక్కి, చట్టాలను చుట్టం చేసుకుని రియల్టర్లు బరితెగిస్తుంటే, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమార్కులకు 'రక్షణ కవచం'లా నిలబడుతున్నారు. రామారావు నగర్, బాలకృష్ణ నగర్, పాపారాయుడు నగర్ కాలనీలు అక్రమ కట్టడాలకు అడ్డాగా మారాయని ఫోటోలతో సహా ఆధారాలు బయటపెట్టినా.. సర్కిల్ 51 అధికారులు మొద్దునిద్ర నటిస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ ఉదాసీనత: సర్కిల్‌కు బాధ్యుడైన డిప్యూటీ కమిషనర్ అన్నీ తెలిసినా చూసి చూడనట్లు వదిలేయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల ఈ మౌనం వెనుక భారీ స్థాయిలో 'నెలవారీ' మామూళ్లు ఉన్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నోటీసుల డ్రామా: ఫిర్యాదులు వచ్చినప్పుడు కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో కూల్చివేతలు శూన్యం. అధికారులు నోటీసులు ఇచ్చిన భవనాల్లోనే రాత్రికి రాత్రే స్లాబులు పడుతుండటం వారి కుమ్మక్కుకు నిదర్శనం.

**బిల్డ్ నౌ నిబంధనలు గాలికి!**

ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్డ్ నౌ చట్టం ఇక్కడ అభాసుపాలవుతోంది. సెట్‌బ్యాక్ సెంటీమీటర్ కూడా వదలకుండా గగనతలానికి భవనాలను నిర్మిస్తున్నారు. అనుమతి పొందిన అంతస్తుల కంటే రెట్టింపు స్థాయిలో నిర్మాణాలు సాగుతున్నా ఏసీపీ నుండి క్షేత్రస్థాయిలో ఉండే చైన్‌మెన్ నుండి అవుట్ సోర్స్, వరకు అందరికీ వాటాలు అందుతున్నాయని స్థానికులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. బి.సి బిల్డింగ్ కలెక్టర్ లు వార్డుల్లో తిరుగుతున్నా, వారి దృష్టి కేవలం వసూళ్లపైనే ఉంది తప్ప అక్రమాలను అడ్డుకోవడంపై లేదు.

**హైడ్రా ఉక్కుపాదం పట్టాల్సిందే!**

కూకట్‌పల్లి సర్కిల్ అధికారులపై నమ్మకం పోయిందని, ముడుపుల మత్తులో మునిగిన ఈ అధికారులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్ని వార్తలు రాసినా, ఎన్నిసార్లు మొత్తుకున్నా అధికారుల తీరులో మార్పు రావడం లేదు. ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయల గండి కొడుతున్న ఈ అధికారులపై ఏసిబి, విజిలెన్స్ విచారణ జరిపించాలి." – సామాజిక కార్యకర్తలు

**ప్రజా డిమాండ్:** రామారావు నగర్, పాపారాయుడు నగర్, బాలకృష్ణ నగర్ కాలనీల్లో నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న భవనాలను తక్షణమే కూల్చివేయాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, అక్రమార్కులకు సహకరిస్తున్న డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఉన్నతాధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని బాధితులు హెచ్చరిస్తున్నారు.

## రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** కాజా నగర్ ఈద్గా మరియు ఎన్టీఆర్ నగర్ మసీదు ల వద్ద జరిగిన బట్టల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాసరావు గార్లు మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు బట్టలను పంపిణి చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దట్టైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరి సోదర మణులకు పండుగను ధనిక ,పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది అని, వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలనే ఉద్దేశ్యంతో బట్టల పంపిణీ చేపట్టడం జరిగినది అని , ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని






,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు



అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు





## గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సాయి వైభవ్ కాలనీ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా నాటిన రుద్రాక్ష మొక్కకు కాసిన రుద్రాక్ష కాయలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బహుకరించిన కాలనీ వాసులు .

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సాయి వైభవ్ కాలనీ వాసులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని, కాలనీ వాసులు పట్టుదలకు నిదర్శనం అని, కాలనీ లో నా చేతుల మీదుగా అన్ని రకాల మొక్కలు పూలు, పండ్ల మొక్కలు, రుద్రాక్ష మొక్కలు నాటించడం జరిగినది అని రుద్రక్షా మొక్కకు కాసిన మొదటి కాపు రుద్రక్షా కాయలను నాకు అందచేయడం చాలా సంతోషంగా ఉంది అని, కాలనీ వాసులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని, కాలనీ వాసుల పట్టుదల కు నిదర్శనం అని, సాయి వైభవ్ కాలనీ హరిత శోభిత వనంగా విరాజిల్లునని,ఇతర కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచారు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. రుద్రాక్ష ( రుద్రంఅక్ష = రుద్రాక్ష దేవదేవుడైన పరమేశ్వరుని స్వరూపమని హిందువుల నమ్మకం. రుద్రుని (శివుడు) అక్షుల నుండి జాలువారిన నీటి బిందువులు భువికి జారి మొక్కలుగా మొలచి వృక్షాలుగా మారినవని అంటారు. అలాంటి వృక్షాలకు కాసిన కాయలను రుద్రాక్షలు అని పిలుస్తారు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. శివుని కన్నీటి బిందువుల నుండి ఉద్భవించిందని నమ్మే పవిత్రమైన గింజ. ఇది ఆధ్యాత్మిక వృద్ధి, మానసిక ప్రశాంతత, మరియు శారీరక ఆరోగ్యాన్ని పెంచడానికి, అలాగే ఒత్తిడిని తగ్గించడానికి ధరిస్తారు. 1 నుండి 21 ముఖాల వరకు ఉండే వివిధ రకాల రుద్రాక్షలు, 5 ముఖాల (పంచముఖి) రుద్రాక్ష అత్యంత సాధారణమైనది అని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సాయి వైభవ్ కాలనీ వాసులు పద్మ, సత్యనారాయణ, సుజిత్, శ్రీనివాస్, అశోక్, రాజు, నవీన్ ,సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మకైనా వేతన ఒప్పందం కోసం సిఐటియును గెలిపించండి

### సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** కార్మిక హక్కుల కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమలో మరొక చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం కోసం కార్మికులకు మెరుగైన సౌకర్యాలు సాధన కోసం సిఐటియును గెలిపించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. రేపు నంది కంది గ్రామంలో ఉన్న బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమ పరిశ్రమలో యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికలు ఉన్నాయి మంగళవారం నాడు బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ గేట్ మీటింగ్కు బ్లూ క్లాత్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అధ్యక్షత నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు హాజరై మాట్లాడుతూ రేపు జరిగే బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమ ఎన్నికల్లో కార్మికుల సంక్షేమం కార్మిక హక్కులు వారి సౌకర్యాల కోసం సిఐటియు సంఘాన్ని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ పరిశ్రమలో గత 29 సంవత్సరాలు నుండి కార్మికులను కంటికి రెప్పలా కాపాడుతూ సిఐటియు సంఘం పని చేసింది అన్నారు. అనేక సౌకర్యాలను కార్మికులకు సాధించి పెట్టడంలో సిఐటియు కృషి చేసింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడుగా తెచ్చి కార్మికులకు ఉన్న హక్కులను కాలరాసింది అన్నారు పరిశ్రమలో.300 లోపు ఉన్న కార్మికులను ప్రభుత్వంతో ఇలాంటి అనుమతి లేకుండా యాజమాన్యం ఇష్టానుసారంగా ఎప్పుడైనా మూసేసుకోవచ్చుననిబంధన ఈ లేబర్ కోర్టులో ఉంది. అన్నారు ఇది కార్మికులకు నష్టం చేసే పద్ధతి ఆయన విమర్శించారు. ఈ పరిశ్రమలో కార్మికులకు మరొకసారి చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం సాధిస్తామని అయినా అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ ఈ కంపెనీలో కార్మికులకు మెరుగైన సౌకర్యాలు సాధించడంలో సిఐటియు కృషి ఉందన్నారు మరొకసారి సిఐటి సంఘానికి అవకాశం ఇవ్వాలని కార్మికుల ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి శ్రీనివాస్ జనార్ధన్ సంజీవులు వీరేశం శ్రీనివాస్ వై రమేష్ నర్సింగరావు పద్మారావు దేవేందర్ శేఖర్ జోసఫ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు



# రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదు..

### ఆది వ్యవస్థ మొహంస త్తాన్ని డ్యామేజ్ చేస్తుంది...



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మూడవ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ప్రభుత్వ ప్రాధాన్యతలు, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ ప్రసంగంలో వివరించారు గవర్నర్ ప్రసంగం మన ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిది ఇక గత ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయింది మన భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే దానిపై దృష్టిసారించాలి. సభలో మాట్లాడే అంశాలపై విప్ ల మధ్య సమన్వయం ఉండాలి సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృధా కాకుండా సమర్ధవంతంగా నడిపేలా చూడాలి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు సబ్జెక్ట్ మాట్లాడటానికి కూడా సమయం ఇవ్వలేదు సీఎల్పీ నేతగా ఉన్న భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదు సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నన్ను సభకు రాకుండా చేశారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలి. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరం. అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాలు పర్యటించి సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలి రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదు.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తుంది వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుంది. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్ లోనే అందరూ స్పందించాలి. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్ నే వచ్చే ఎన్నికలకు ఎజెండా అవుతుంది. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టండి 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందే..

# మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** కూకట్ పల్లి రామాలయంలో రాబోయే శ్రీరామనవమికి సంబంధించి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు ...ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు మాట్లాడుతూ వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ ,ఎలక్ట్రికల్ శాంతిభద్రతలు అధికారులు పరస్పరం కోఆర్డినేషన్ చేసుకుని ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ...రాబోయే భక్తులకు మంచినీరు సౌకర్యం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే శాంతిభద్రతల విషయంలో అనుక్షణం కూడా ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. భక్తులు కూడా అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన మార్గంలో వెళ్లాలని కోరారు.. దీనికి అనుగుణంగానే ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు నిర్మించాలని.. అన్నదానం దగ్గర ఎటువంటి ఇబ్బంది జరగకుండా స్టాల్స్ ఎక్కువ ఏర్పాట్లు చేయాలని సమీక్షలో ఆలయ అధికారులకు సూచించడం జరిగింది... ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ,వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ ,శాంతిభద్రతలు,ట్రాఫిక్, మొదలగు అన్ని విభాగాల అధికారులు.. మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ ,మాధవరం రోజా దేవి రంగారావు ,మాజీ చైర్మన్ తులసిరావు, సూర్యారావు, ఆనందరావు అశోక్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి

### ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** ఆయన మంగళవారం స్థానిక నాయకులతో కలిసి స్థానిక ఇంద్రానగర్లో పాదయాత్ర నిర్వహించారు .ఇటీవల ముఖ్యమంత్రి కూకట్ పల్లి వచ్చిన సందర్భంలో ఇక్కడ సమస్యలపై స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు రమేష్ బస్తీలో పాదయాత్ర చేపట్టారు .ఇక్కడ డ్రైనేజీ లైన్ త్రాగునీరు రహదారులు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి కొత్తగా విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని స్థానికులు రమేష్ కి విన్నవించారు. డ్రైనేజీ పైప్లైన్ కోసం గతంలోనే అనుమతులు లభించాయని అయితే ఈ పనులను మధ్యలో ఆపివేయడం జరిగిందని వివరించారు .దీనిపై ఆయన స్పందిస్తూ అనుమతులు ఉన్నంతవరకు పనులను వెంటనే పూర్తి చేయాలని రమేష్ అధికారులకు సూచించారు .కాగా ఈబస్తీ తో పాటు ఐడిపిఎల్ కు చెందిన స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకున్నారని స్థానికులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు .దీనిపై ఆయన స్పందిస్తూ ఐపీఎల్ భూములు కబ్జాపై ప్రభుత్వం ఇప్పటికే విచారణ చేపట్టిందన్నారు విచారణ పూర్తయి నివేదిక రాగానే కబ్జాలో ఎవరున్నా ఎంతటి వారైనా పార్టీలకతీతంగా కబ్జాదారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కబ్జా స్థలాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు గౌడ్ ,సోను ,పులి శివ గౌడ్, మధు, నరేందర్ ,తిరుపతయ్య ,సత్యం, శంకర్ గౌడ్, ఏ రాజు ,బి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధనగ్న ప్రదర్శన తో రాస్తారోక్ -ABVP




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 17- మార్చ్ -26:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కూకట్పల్లి విభాగ్ కూకట్ పల్లి జిల్లా కూకట్ పల్లి లో రాస్తారోక్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి రాష్ట్ర కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ విద్యారంగానికి బడ్జెట్ లో 15% నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న 9500 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, విద్యా కమీషన్ నివేదికను తిరస్కరించాలని, పెంచిన ఇంజనీరింగ్ ఫార్మా కళాశాలలలో ఫీజుల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలనీ, బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగంపై ప్రత్యేక చర్చ పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ నగేష్ రాష్ట్ర కార్య సమితి సభ్యుడు రిషి, రాష్ట్ర టెక్నికల్ సెల్ కన్వీనర్ పూజిత్, రాష్ట్ర సవిష్కర్ కో కన్వీనర్ గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాఘవేంద్ర, తరుణ్,నగర కార్యదర్శులు ధనుంజయ్, ఆకాష్, రఘు, నిహాల్, అవినాష్, నరసింహా, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత ఖరీదైన కార్లు ధర తెలిస్తే షాకవుతారు








ప్రపంచవ్యాప్తంగా కార్లను ఇష్టపడే వారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కార్లలో కూడా రకాల మోడళ్లు ఉంటాయి. చాలా మంది ఈ కార్ల కొనుగోలుపై దృష్టి సారిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచంలో చాలా బలమైన, శక్తివంతమైన కార్లు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కార్లు మీకు తెలుసా? ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన, ఎత్తైన కార్ల గురించి తెలుసుకుందాం.. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారు. ఈ కారు ధర 205 కోట్ల రూపాయలు. ఇది ఖరీదైన కారు అయినప్పటికీ, ఇది చాలా పరిమిత మోడళ్లు మాత్రమే ఉంటాయి. ఈ నాలుగు సీట్ల కారు చాలా రాయల్‌గా కనిపిస్తుంది. ఈ కారు రూపాన్ని ఇష్టపడని వ్యక్తి ప్రపంచంలో ఎవరూ ఉండరు. ఈ కారు 5 సెకన్లలో 100 %ఎవజూష్ట్ర% వేగాన్ని అందుకుంటుంది. ఈ కారులో అనేక ఫీచర్స్ ఉంటాయి. అందుకే ఈ కార్లు చాలా ఖరీదైనవి. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఇంత ఖరీదైన కారు ఉన్నప్పటికీ, చాలా మంది దానిని కొనడానికి ఇష్టపడతారు.

ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారు. ఈ కారు ధర 205 కోట్ల రూపాయలు. ఇది ఖరీదైన కారు అయినప్పటికీ, ఇది చాలా పరిమిత మోడళ్లు మాత్రమే ఉంటాయి. ఈ నాలుగు సీట్ల కారు చాలా రాయల్‌గా కనిపిస్తుంది. ఈ కారు రూపాన్ని ఇష్టపడని వ్యక్తి ప్రపంచంలో ఎవరూ ఉండరు. ఈ కారు 5 సెకన్లలో 100 %ఎవజూష్ట్ర% వేగాన్ని అందుకుంటుంది. ఈ కారులో అనేక ఫీచర్స్ ఉంటాయి. అందుకే ఈ కార్లు చాలా ఖరీదైనవి. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఇంత ఖరీదైన కారు ఉన్నప్పటికీ, చాలా మంది దానిని కొనడానికి ఇష్టపడతారు.

1 / 5

ఇది ప్రపంచంలోనే రెండవ అత్యంత ఖరీదైన కారు కూడా. ఈ కారు 2019లో విడుదలైంది. ఈ కారు ధర 132 కోట్ల రూపాయలు. ఈ కారును బ్లాక్ కలర్ కార్ అని కూడా పిలుస్తారు. ఈ కారు గరిష్ట వేగం గంటకు 420 కి.మీ.

ఇది ప్రపంచంలోనే రెండవ అత్యంత ఖరీదైన కారు కూడా. ఈ కారు 2019లో విడుదలైంది. ఈ కారు ధర 132 కోట్ల రూపాయలు. ఈ కారును బ్లాక్ కలర్ కార్ అని కూడా పిలుస్తారు. ఈ కారు గరిష్ట వేగం గంటకు 420 కి.మీ.

2 / 5

ఇది ప్రపంచంలో మూడవ అత్యంత ఖరీదైన కారు. దీని ధర రూ.125 కోట్లు. ఈ కారు లుక్ చాలా హెవీగా ఉంది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 335 కి.మీ. ఈ కారు కేవలం 2.8 సెకన్లలో 100 కి.మీ. ఇది ప్రపంచంలో మూడవ అత్యంత ఖరీదైన కారు. దీని ధర రూ.125 కోట్లు. ఈ కారు లుక్ చాలా హెవీగా ఉంది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 335 కి.మీ. ఈ కారు కేవలం 2.8 సెకన్లలో 100 కి.మీ.

3 / 5

రోల్స్ రాయిస్ స్వెప్‌టైల్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారుగా పరిగణిస్తారు. ఈ కారు చాలా విలాసవంతమైనది. ఈ కారు చాలా సినిమాల్లో ఉపయోగించారు. ఈ కారును తయారు చేసేందుకు కంపెనీకి ఐదేళ్లు పట్టింది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 250 కి.మీ.

రోల్స్ రాయిస్ స్వెప్‌టైల్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారుగా పరిగణిస్తారు. ఈ కారు చాలా విలాసవంతమైనది. ఈ కారు చాలా సినిమాల్లో ఉపయోగించారు. ఈ కారును తయారు చేసేందుకు కంపెనీకి ఐదేళ్లు పట్టింది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 250 కి.మీ.

4 / 5

బుగట్టి సెంటోడీసీ కారు కూడా తక్కువేమీ కాదు. ఈ లగ్జరీ కారు ధర 64 కోట్ల రూపాయలు. ఈ కారు వేగం గంటకు 420 కి.మీ. బుగట్టి సెంటోడీసీ కారు కూడా తక్కువేమీ కాదు. ఈ లగ్జరీ కారు ధర 64 కోట్ల రూపాయలు. ఈ కారు వేగం గంటకు 420 కి.మీ.

# ఎలక్ట్రిక్ మార్కెట్‌కు ప్రధాన అడ్డంకి ఇదే లేకుంటే టాప్ గేర్ లో విక్రయాలు



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ పుంజుకుంది. ఆ విభాగంలో విడుదలైన కార్లు, స్కూటర్లను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు. మండుతున్న పెట్రోలు ధరల నుంచి ఉపశమనం పొందటానికి ఇవి ప్రత్యామ్నాయంగా మారాయి. అనేక కంపెనీలు ఎలక్ట్రిక్ విభాగంలో వాహనాలను విడుదల చేస్తున్నాయి. వీటి విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశంలో స్థాయికి తగిన విధంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం జరగడం లేదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ లో అమ్మకాలు జరుగుతున్నా, మిగిలిన వాహనాలతో పోల్చితే తక్కువగానే ఉంటున్నాయి. దీనికి గల కారణాలను తెలుసుకుందాం. దేశంలో ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ ఇటీవల బాగా పెరిగింది. కానీ మొత్తం పాసింజర్ వాహనాల పరిమాణంతో పోల్చితే చ్చాలా తక్కువగానే ఉంది. ఇక్కడ ఎలక్ట్రిక్ కార్ల కంటే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలే ఎక్కువ. కార్లు కేవలం పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. వాహనాల విక్రయాలలో ఈవీలు 2023లో చైనాలో 30 శాతం, యూనైటెడ్ స్టేట్స్ లో 10 శాతం ఉన్నాయి. కానీ మన దేశంలో కేవలం ఆరు శాతం మాత్రమే కావడం గమనార్హం. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం.. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు దారులకు చార్జింగ్ అతి పెద్ద సమస్యగా మారింది. మన దేశంలో 2024 ఫిబ్రవరి నాటికి 12,146 పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయి. అంటే 125 ఈవీలకు కేవలం ఒక స్టేషన్ మాత్రమే అందుబాటులో ఉంది. అయితే చైనాలో పది ఈవీలకు, అమెరికాలో 20 ఈవీలకు ఒక స్టేషన్ ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. దీంతో మన దేశంలో చాలామంది తమ ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ కోసం హోమ్ చార్జింగ్ సొల్యూషన్లపైనే ఆధారపడుతున్నారు. సాధారణంగా పెట్రోలు నడిచే వాహనంలో ఇంధనం పోయించుకుని రాకపోకలు సాగించవచ్చు. కానీ ఎలక్ట్రిక్ వాహనాలు పనిచేయాలంటే వాటికి చార్జింగ్ అవసరం. వీటిని చార్జింగ్ చేయడానికి కొంత సమయం పడుతుంది. మన దేశంలో పబ్లిక్ చార్జర్లు తొందరగా లభించకపోవడం పెద్ద సమస్యగా మారింది. పరిమిత గ్రిడ్ కనెక్టివిటీ, నిర్వహణ ఆలస్యం కారణంగా కొన్ని తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. చార్జింగ్ విషయానికి వస్తే దేశంలో సగటు ఈవీ చార్జింగ్ సమయం 90 నుంచి 120 నిమిషాల వరకూ ఉంటుంది. అదే ప్రపంచంలోని పలు దేశాలలో ఇది 30 నుంచి 60 నిమిషాలు మాత్రమే ఉంది. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద వాహన మార్కెట్ గా మన దేశం పేరుపొందింది. ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మహీంద్రా, మారుతీ సుజుకీ, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటారు, హ్యుందాయ్, కియా తదితర కంపెనీలు వివిధ మోడళ్లను విడుదల చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల విభాగంలో టాటా మోటార్స్ దే ఆధిపత్యం. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా లాంగ్ రేంజ్ బ్యాటరీలను డెవలప్ చేయాలి. మరింత తక్కువ ధరకు ఉత్పత్తి కొనసాగించాలి. చార్జింగ్ నెట్ వర్క్ ను పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయకుండా విస్తరించాలి.